www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
18 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:355

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# నేటి నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర

## హన్మకొండకు రాహుల్, ప్రియాంక గాంధీ

- రామప్ప దేవాలయ దర్శనం.. 'ఆరు గ్యారంటీలకు' పూజ
- ములుగు, భూపాలపల్లి పరిధిలో మహిళలతో ముచ్చట్లు
- రేపు కరీంనగర్, ఎల్లుండి నిజామాబాద్ జిల్లాల్లో యాత్ర



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ షురూ చేస్తోంది. దానిలో భాగంగా నేటి నుంచి బస్సు యాత్ర మొదలు కానుంది. ఓ వైపు చేరికల పై దృష్టిపెడుతూనే మరో వైపు ఎన్నికల్లో ప్రచార వ్యూహాలు, ఎత్తుకుపై ఎత్తులు వేస్తోంది. ఇప్పటికే 55 మంది అభ్యర్థులతో ఫస్ట్‌లిస్ట్ రిలీజ్ చేసిన 'హస్తం' పార్టీ.. రెండో జాబితాపైన తీవ్ర కసరత్తే చేస్తోంది. ఇటు పోలింగ్ కు తక్కువ సమయమే మిగిలి ఉండడంతో ప్రచారంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగా నేటి నుంచి మూడు రోజుల పాటు కొనసాగే బస్సుయాత్రను ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హన్మకొండలోని రామప్పదేవాయలం నుంచి ప్రారంభించనున్నారు. ముందుగా రామప్ప దేవాలయాన్ని దర్శించుకుని ఆరు గ్యారంటీలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించనున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో కొనసాగే ఈ యాత్రలో ఇరువురు నేతలు పాల్గొంటారు. బస్సు యాత్రతో పాటు పలు చోట్ల పాదయాత్ర చేపట్టి కార్మికులు,ఇతర వర్గాలతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా.. జగిత్యాల జిల్లా ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. ములుగు, పెద్దపల్లి, ఆర్మూర్ బహిరంగ సభల్లో ఇరువురు పాల్గొననున్నారు. ప్రతి రోజు మూడు నియోజక వర్గాల చొప్పున 12 రోజుల పాటు తెలంగాణలోని 36 నియోజకవర్గాల్లో ఈ యాత్ర కొనసాగేలా టీపీసీసీ ప్లాన్ చేసింది. ఇక నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిశాక మూడో విడత నిర్వహించాలని భావిస్తున్న కాంగ్రెస్.. ఈ యాత్రకు సోనియా రంగంలోకి దించాలని భావిస్తోంది. సోనియాతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యేలా టీపీసీసీ ప్రణాళిక రూపొందిస్తోంది. అయితే.. ముందుగా జగిత్యాల జిల్లా కొండగట్టు నుండి ఈ యాత్రను ప్రారంభించాలని భావించినా, వేదిక రామప్ప ఆలయానికి మారింది.

**అధికారంలోకి రాగానే ఉద్యోగం..**
**రజినీ అనే యువతికి రేవంత్ హామీ**

నాంపల్లి కి చెందిన దివ్యాంగురాలు రజినీ మంగళవారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిశారు. పీజీ పూర్తి చేసిన ఉద్యోగం రాలేదని, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని ఆవేదనను రేవంత్ తో పంచుకున్నారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీన ఏల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా దివ్యాంగురాలిని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఆమె అర్హతలకు తగ్గ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ స్కీముల కార్డుపై రేవంత్ రెడ్డి స్వయంగా తన దస్తూరీతో దివ్యంగురాలి వివరాలు నమోదు చేసుకున్నారు.



# రెండు వందల శాతం పాలకుర్తి టికెట్ నాదే..

- కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి
- పాలకుర్తి పోరాట వారసత్వం ఉన్న గడ్డ
- బీఆర్ఎస్ పార్టీ గోల్‌మాల్ మాటలు నమ్మొద్దు
- పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- 'లోకల్‌నేను.. ఎర్రబెల్లి నాన్‌లోకల్' అని పునరుద్ఘాటన

2




# 'పొన్నాల' ది ద్రోహం కాదా?

## తల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచింది నిజం కాదా?

- నాలుగు దశాబ్దాల పాటు ఆదరించింది కాంగ్రెస్ పార్టీనే కదా?
- తెలంగాణకు తొలి పీసీసీ అధ్యక్షుడిని చేసి గౌరవం ఇయ్యలేదా?
- ప్రజల నమ్మకం కోల్పోయి.. రెండు సార్లు ఘోరంగా ఓడిందెవరు?
- ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే లక్ష్మయ్యను చేరదీసిన కేసీఆర్
- డీఎస్‌కు జరిగిన అవమానమే.. పొన్నాలకు జరగడం ఖాయం

**స్టేట్‌బ్యూరో, విశాల భారతి:**

40 ఏండ్ల రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి పొన్నాల లక్ష్మయ్య అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేగా, మంత్రిగా.. తెలంగాణ తొలి పీసీసీ ప్రెసిడెంట్‌గా చేసి గౌరవించిన పార్టీకి పొన్నాల వెన్నుపోటు పొడిచాడని పలువురు మండిపడుతున్నారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి.. ఇప్పుడు 'బీసీలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదు, బీసీలను అణగకొడుతున్నారు' అంటూ నమ్మలేని సాకులు చూపుతూ తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి పోవడం నమ్మకద్రోహం కాదా అంటూ ప్రశ్నిస్తున్నారు. పోతూ పోతూ అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్‌కు దీటుగా

..మిగతా 2 లో



# డబ్బులు పంచుతోంది బీఆర్ఎస్సే

- అందుకే అమరవీరుల స్థూపానికి రావాలని సవాల్ విసిరా..
- మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బులు పంచలేదా?
- డబ్బు పంచకుండా ఎన్నికలకు వెళ్లే దమ్ము కేసీఆర్ కు ఉందా?
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



# సిద్ధిపేట రుణం ఎన్నటికీ తీర్చుకోలేను

- సిద్దిపేట ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ భావోద్వేగం
- తెలంగాణ ఉద్యమానికి ఇక్కడే పునాది
- విపక్షాలతో పెను ప్రమాదం పొంచి ఉందని సిరిసిల్లలో వ్యాఖ్యలు
- ధరణి కావాలో వద్దో ప్రజలే తేల్చుకోవాలన్న కేసీఆర్
- నచ్చకపోతే చీరలు బతుకమ్మ చీరలు తీసుకోవద్దని సూచన
- చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చీరల పథకం

**సిద్దిపేట,విశాలభారతి:**

సిద్దిపేట ప్రజాశీర్వాద సభలో సీఎం కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. సిద్దిపేట గడ్డ తనకు అన్నీ ఇచ్చిందని తెలిపారు. తనకు సానబెట్టి, పెద్దవాడ్ని చేసి, చదువు చెప్పిందీ... రాజకీయంగా జన్మనిచ్చిందీ సిద్ధిపేట గడ్డేనని కేసీఆర్ స్పష్టం చేశారు. ఓ నాయకుడ్ని చేసి, తెలంగాణ సీఎం అయ్యేంత ఎత్తుకు తీసుకెళ్లిందని చెప్పారు. దేశం ఆశ్చర్యపోయేలా తెలంగాణను ముందుకు తీసుకెళుతున్నామంటే సిద్ధిపేట గడ్డ అందించిన బలమేనన్నారు. ప్రతి సందర్భంలో తనను విజేతగా నిలిపిన సిద్ధిపేట రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని సీఎం

..మిగతా 2 లో



# ఏం చేశావని ఓట్లు అడగడానికి వచ్చావు

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పై తిరగబడ్డ గ్రామస్తులు

**స్టేట్‌బ్యూరో, విశాల భారతి:**

ఏం అభివృద్ధి చేశావని ఇప్పుడు ఓట్లు అడగడానికి వచ్చావా అంటూ గ్రామస్థులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పై తిరగబడ్డారు. ఐదు సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా తమ గ్రామానికి రాని ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు వచ్చడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామ అభివృద్ధికి ఏం చేశావని అడిగితే ఎమ్మెల్యే అక్కడినుంచి సమాధానం చెప్పకుండా పారిపోయాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెంకట్ రావుపల్లి గ్రామానికి వెళ్లారు. అయితే అక్కడ ఎమ్మెల్యే ప్రసంగాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ప్రసంగాన్ని మధ్యలోనే వదిలేసి.. ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.



# బీఎస్పీ మేనిఫెస్టో విడుదల

- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

..మిగతా 2 లో

# ప్రవళిక కేసులో ట్విస్ట్

- ప్రేమ వ్యవహారమే కారణమన్న కుటుంబసభ్యులు
- శివరామ్ పై కేసు నమోదు

**విశాలభారతి,హైదరాబాద్:**

ప్రవళిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకున్నది. పోటీ పరీక్షలు వాయిదా పడటం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నదని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కాగా తాజాగా ప్రవళిక తల్లి, సోదరుడు విడుదల చేసిన వీడియో సంచలనంగా మారింది. శివరామ్ అనే యువకుడి వేధింపులే వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నదని వారు

..మిగతా 2 లో



# డబ్బులు పంచుతోంది బీఆర్ఎస్ పార్టీయే

- అందుకే అమరవీరుల స్థూపానికి రావాలని సవాల్ విసిరా..
- మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బులు పంచలేదా?
- డబ్బు పంచకుండా ఎన్నికలకు వెళ్లే దమ్ము కేసీఆర్ కు ఉందా?
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీయే డబ్బులు పంచి అధికారంలోకి రావాలని చూస్తోందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ పార్టీపైనే ఉల్టా ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. డబ్బులు, మద్యం పంచి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని కేటీఆర్, హరీశ్‌రావు పదేపదే ఆరోపణలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ మండిపడ్డారు. హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో భాజపా, భారాస పోటీ పడి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశాయన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'మునుగోడులో కాంగ్రెస్ చుక్క మందు, డబ్బు పంచలేదు. దేశంలోనే హుజూరాబాద్ అత్యంత ఖరీదైన ఎన్నికలని ఆనాడు విశ్లేషకులు అభివర్ణించారు. మాపై ఆరోపణలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అందుకే నేను సూటిగా సవాల్ విసిరా. మద్యం ,డబ్బు పంచకుండా ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరా. కేసీఆర్ రాకపోగా.. అమరవీరుల స్తూపం వద్దకు వెళితే నన్ను అరెస్టు చేస్తారా?ముందస్తు అనుమతి పేరుతో పోలీసులు నన్ను నిర్బంధించారు. మా కార్యకర్తలపై దాడులు చేశారు. ప్రతీ నిరుద్యోగ యువకుడు ముందుకొచ్చి కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలను ఊడగొట్టాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడతాం. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది'' అని వెల్లడించారు.



# బీఎస్పీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**విశాలభారతి, హైదరాబాద్:** బహుజన సమాజ్‌వాదీ పార్టీ (బీఎస్పీ) ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విడుదల చేశారు. కాన్షీ యువ సర్కార్ పేరిట యువతకు ఐదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆ 10 లక్షల ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

**మేనిఫెస్టోలోని ఇతర అంశాలు..**

- ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతి మండలం నుంచి ఏటా 100 మంది విద్యార్థులకు విదేశీ విద్యను అందిస్తాం.
- ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తాం.
- ప్రతి కుటుంబానికి ₹15లక్షల ఆరోగ్య బీమా ప్యాకేజీ
- ఏటా ₹25వేల కోట్లతో పౌష్టికాహార, ఆరోగ్య బడ్జెట్
- భీం రక్షా కేంద్రాలు కింద వృద్ధులకు వసతి, ఆహారం, వైద్యం

# సిద్ధిపేట రుణం ఎన్నటికీ తీర్చుకోలేను

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ వ్యాఖ్యానించారు.

బంగారం వంటి భూములున్నా నీళ్లు లేక ఒకప్పుడు పంటలు పండించుకోలేకపోయామని గుర్తు చేసుకున్నారు. సిద్ధిపేటలో నీళ్ల కరవు వస్తే ట్యాంకర్లతో నీళ్లు తెప్పించామని ఆనాటి సంఘటనలను తెలిపారు. ఒక్క బోరు కూడా పడని స్థితిలో లోయర్ మానేరు నీళ్లతో జాతర చేసుకున్నామని, ఇవాళ తెలంగాణ అంతా అమలవుతున్న మిషన్ భగీరథకు నాటి సిద్ధిపేట మంచినీటి పథకమే స్ఫూర్తి అని వివరించారు. తెలంగాణ ఉద్యమం సాధించడానికి కూడా సిద్ధిపేట గడ్డమీదే పునాది పడిందని కేసీఆర్ తెలిపారు.

సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో..

విపక్ష పార్టీలతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ సూచించారు. తన 70 ఏళ్ల జీవితంలో సిరిసిల్లలో కనీసం వందసార్లు తిరిగినట్టు తెలిపారు. ఒకప్పుడు సిరిసిల్ల ప్రాంతాన్ని చూస్తే కన్నీళ్లు వచ్చేవన్నారు. ఇప్పుడు అప్పర్ మానేరులో చూస్తే ఏడాదంతా నీరు ఉంటోందని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తే ఆదరించి.. గెలిపించారని ధన్యవాదాలు తెలిపారు. కానీ, అప్పట్లో ఏడుగురు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడంతో ఎంతో చలించిపోయినట్లు గుర్తుచేసుకున్నారు. పార్టీ నిధులు, చందాలు సేకరించి చేనేత కార్మికులకు సాయం చేశామన్నారు. కేటీఆర్ చేనేత శాఖ మంత్రి అయిన తర్వాత సిరిసిల్ల రూపు రేఖలు మారిపోయాయని ప్రశంసలు కురిపించారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు బతుకమ్మ చీరల పథకం అమలు చేస్తున్నామని, బతుకమ్మ చీరల పంపిణీ కేవలం చేనేత కార్మికులను ఆదుకునేందుకే అని స్పష్టం చేశారు. చివరికి ఆ పథకాన్ని కూడా రాజకీయం చేశారని మండిపడ్డారు. నచ్చకపోతే చీరలు తీసుకోవద్దని సూచించారు. అంతే కానీ, చీరల పంపిణీని రాజకీయం చేయొద్దని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో సిరిసిల్ల మంచి విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారని, ధరణి రద్దయితే మళ్లీ వీఆర్వోలు వచ్చి పెత్తనం చేస్తారని హెచ్చరించారు. రైతులంతా అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సిందేనని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసేసి రైతులను ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధరణి ఉండాలో?.. రద్దు కావాలో? రైతులే నిర్ణయించుకోవాలని కోరారు. రైతు బంధు లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని విమర్శించారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు చెబుతున్నారని, 3 గంటలు కావాలా? 24 గంటల కరెంటు కావాలా? 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ సరిపడా కరెంటు ఇవ్వలేదని కేసీఆర్ విమర్శించారు.

రోడ్డు పక్కన దాబాలో చాయ్ తాగిన కేసీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు పక్కన ఉండే దాబాలో చాయ్ తాగారు. ఈ రోజు ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు. అనంతరం సిద్ధిపేట నుంచి హైదరాబాద్ వస్తూ, మార్గమధ్యంలో కొద్దిసేపు దాబాలో ఆగి చాయ్ తాగారు. కేసీఆర్‌తో పాటు మంత్రి హరీశ్ రావు తదిరులు కూడా ఉన్నారు. వారు కాసేపు సరదాగా ముచ్చటించుకున్నారు.

సిద్ధిపేటలో అట్లాస్ సైకిల్ కథ చెప్పిన కేసీఆర్

సిద్ధిపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ అట్లాస్ సైకిల్ కథ చెప్పారు. ఒకానొక సమయంలో మిట్టపల్లిలో కార్యక్రమం ఉంటే పోయానని, రామంచ గ్రామానికి చెందిన ఓ ఆడబిడ్డ పరుగెత్తుకుంటూ వచ్చి బిడ్డ పెండ్లి ఎత్తిపోయేటట్టుందని కన్నీళ్లు పెట్టుకుందన్నారు. "బిడ్డ పెండ్లికి అల్లునికి ఓ అట్లాస్ సైకిల్ పెడ్తానని ఒప్పుకున్నా.. అన్ని కుదినయ్ కానీ అట్లాస్ సైకిల్ కొనిచ్చేందుకు మాత్రం పైసల్ కూడలేదు. రేపే పెండ్లి.." అని చెప్పిందని తెలిపారు. వెంటనే అట్లాస్ సైకిల్‌కు ఎంతవుతుందని నా గన్ మెన్లను అడిగితే.. 1900 రూపాయలు ఉంటదని చెప్పిండ్రు. జేబుల నుంచి 1900 తీసి ఆమె చేతుల పెట్టిన. ఏం బాధపడకు.. "సైకిల్ తీసుకొచ్చి పెట్టి.. బిడ్డ పెండ్లి మంచిగా చెయ్యి" అని చెప్పినట్లు వివరించారు. అనంతరం పిల్లగాడిని పిలిచి "ఏమిరా నీకు బద్ధి లేదా.. గింత మంచిగా బంగారం అసొంటి పిల్లను ఇస్తుంటే.. అమ్మాయిని చేసుకుంటవా.. సైకిల్‌ను పెండ్లి చేసుకుంటున్నావా" అని అడిగానన్నారు. వాళ్ల అయ్య తిడుతున్నట్లు పిల్లగాడు చెప్పాడు. కార్యక్రమం ముగిసిన తర్వాత మూడు గంటల ప్రాంతంలో మళ్లీ తిరిగి వస్తున్నాం. కానీ ఆమె చేతులో పసుపు కుంకుమ కొబ్బరి కాయతో సిద్ధంగా ఉంది. "ఏమమ్మా ఇంకా పోలేదా" అని అడిగితే.. లేదు సార్.. "ఈ సైకిల్‌కు నువ్వే కొబ్బరికాయ కొట్టాలే.. నీ చెయ్యి మంచిది.." అని అడిగింది. నేను వచ్చి కొబ్బరి కాయ కొట్టిన. అప్పుడు సీన్ ఎంత అందంగా ఉందంటే.. కొత్త సైకిల్‌ను అల్లుడు తొక్కుతుంటే.. ముందు పెండ్లి పిల్ల కూసుంది.. వెనుకకు అత్త కూసుంది. ఒకే సైకిల్ మీద ముగ్గురు పోతుంటే.. నాయకులంతా ఆనందంతో చప్పట్లు కొట్టసాగింద్రని సీఎం చెప్పుకొచ్చారు.



# రెండు వందల శాతం పాలకుర్తి టికెట్ నాదే..

- కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి
- పాలకుర్తి పోరాట వారసత్వం ఉన్న గడ్డ
- బీఆర్ఎస్ పార్టీ గోల్‌మాల్ మాటలు నమ్మొద్దు
- పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- 'లోకల్‌నేను.. ఎర్రబెల్లి నాన్‌లోకల్' అని పునరుద్ఘాటన

**పాలకుర్తి , విశాల భారతి:**

'పాలకుర్తి పోరాట వారసత్వం ఉన్న గడ్డ.. ఇక్కడి ప్రజలకు ధైర్యం, తెగింపు ఎక్కువ.. ఎవరో భయపెడితే భయపడే వాళ్లు కాదు ఇక్కడి ప్రజలు' అని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడొద్దు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలో చిన్న వంగర, చిట్యాల గ్రామాలలో 'గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు ఝాన్సమ్మ 'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీలు నిర్వహించి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా, అర్హులైన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అందజేస్తుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ లెవల్ నుంచి కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తానని ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు భారీగా డీఎస్సీ , తదితర నోటిఫికేషన్లు వేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వారి



అభివృద్ధికి బాటలు వేస్తామని ఝాన్సీరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక నుంచి ప్రజాసేవకే అంకితం అవుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మంత్రి అయి కూడా ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను అధికార బీఆర్ఎస్‌కాపీ కొడుతూ మేనిఫెస్టో రూపొందించారని, రెండుసార్లుగా మోసం చేసిన తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను ఆయన మాటలను నమ్మడం లేదన్నారు. ఇక్కడ ఉండే మంత్రి కూడా మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నాడని మండిపడ్డారు.

**పాలకుర్తి లోకల్‌మనమే..**

'పాలకుర్తి లోకల్‌మనమే.. మనదే అడ్డా .. కానీ ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అడ్డాగా మార్చుకున్నాడు. ఇప్పుడు మనం లోకల్.. ఆయన నాన్ లోకల్ .. ఈ పాలకుర్తి అడ్డాలో కాంగ్రెస్‌జెండా ఎగరేద్దాం.. వందకు రెండు వందల శాతం కాంగ్రెస్ టికెట్ నాదే.. ఇక నుంచి పాలకుర్తి అడ్డా నాదే. బీఆర్ఎస్ పార్టీ చెప్పే మాటలు నమ్మవద్దు ఇవన్నీ వారి జిమ్మిక్కులు లొంగకండి. నేనున్న, నేనుంటా. ఒక్కసారి ఆశీర్వదించండి.' అని ఝాన్సీరెడ్డి పాలకుర్తి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హామ్య నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, పీసీసీ మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ ముత్యాల పూర్ణ చందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పన్నీరు వేణు,మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్ యాదవ్,ఎంపీటీసీ మెట్టు నగేష్ సౌజన్య, నాయకులు రామ్ రెడ్డి, సీతారాం నాయక్, శ్యామ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న బీఆర్ఎస్ లీడర్ల చేరికలు

జనగామ జిల్లా కొడకండ్ల మండలం హాక్యతండ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య చందులాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర్మారపు బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో ఉమ్మడి కొడకండ్ల కాంటెస్టెడ్ సర్పంచ్ గూగులోత్ రాములు నాయక్, గూగులోత్ గోపియా నాయక్, బిచ్చు నాయక్ శంకర్ నాయక్, బానోత్ కిషన్ భుక్య దేవా వారితోపాటు దాదాపు 180 కుటుంబాలు బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో పీసీసీ నేతలు, నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎఫ్‌ఏసెస్ మాజీ చైర్మన్ కుందూరు మురలీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నూనేమంతల సోమనర్సయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ అబ్దుల్లా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పొన్నాల' ది ద్రోహం కాదా?

మొదటిపేజీ తరువాయి

తయారుచేసిన రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదంటూ హితవు పలుకుతున్నారు.

**'పొన్నాల'కు సిగ్గులేదు**

'ఇన్నాళ్లు ఆదరించిన పార్టీని వీడేందుకు నిజంగా పొన్నాలకు సిగ్గులేదు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పొన్నాలకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇస్తే.. తొలి పీసీసీ అధ్యక్షుడిగా ఉండి 40 వేల పైచిలుకు ఓట్లతో ఓడిపోయిండు. ఇంత చేసి ఆయనేమన్నా కాంగ్రెస్ పార్టీని ఉద్ధరించిండా అంటే అదీ లేదు. పార్టీలో సీనియర్ అని చెప్పుకునే పొన్నాల ఏనాడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేయలేదు. అసలు ఆయన జనగామ దాటి ప్రజలు గుర్తిస్తారా? జనగామ ప్రజలే ఆయనను పట్టించుకోవడం లేదు. రెండుసార్లు అవకాశం ఇస్తే ప్రత్యర్థులు చేతుల్లో ఘోరంగా ఓడిపోయిన పొన్నాల ఈసారి కూడా సీటు కావాలని డిమాండ్లు పెట్టిండు. తీరా సీట్లు ప్రకటించక ముందే కన్న తల్లి లాంటి పార్టీకి రాజీనామా చేసిండు. ఈ వయసులో రాజకీయాలు వెలగబెడతానంటూ అధికార పార్టీ వంచన చేరిండు. నిజానికి చెప్పాలంటే ఇప్పటికే పూర్తి రాజకీయ జీవితాన్ని అనుభవించిన పొన్నాల ఇంక కారు పార్టీలో చేసేదేముంటది. కెసిఆర్ కు ఊడిగం చేయడం తప్ప.' అంటూ పలువురు సీనియర్‌కాంగ్రెస్‌నాయకులు విమర్శిస్తున్నారు.

**రాజకీయ లబ్ధి కోసమే..**

పొన్నాల రాజీనామా చేసిండు అని తెల్వగానే గులాబీ బాసు రంగంలోకి దిగారు. కొడుకుతో రాయబారం పంపారు. తమ పార్టీలోకి రావాలంటూ కేటీఆర్ ఆహ్వానించారు. బీసీలకు తమ పార్టీ ప్రాధాన్యమిస్తుందని, గొప్పలు చెప్పుకోవడం అధికార పార్టీకి షరా మామూలే కదా.. వాస్తవానికి బీసీలకు మోసం చేసింది అధికారం పార్టీ అన్న విషయం రాష్ట్రంలో అందరికీ తెలిసిందే. పైగా 40 ఏండ్ల సీనియర్ రాజకీయ నేతను రేవంత్ రెడ్డి అవమానించిండు అంటూ కొత్త రాగాలు అందుకుంది అధికార పార్టీ. పొన్నాల సూపర్.. తోపు ఆయన అనుభవం పార్టీ ఉపయోగించుకుంటుంది అంటూ జనగామలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గులాబీ దళపతి. కన్నతల్లి లాంటి పార్టీని కాదని కారెక్కిన డీఎస్‌ను ఎంత ఘోరంగా అవమానించింది అందరికీ తెలిసిన విషయమే. పార్టీలో చేరే ముందు వారందరికీ ఎంతో ప్రాధాన్యం ఇస్తామంటూ కారు ఓనరు ఇచ్చే బిల్డప్ మామూలుగా ఉండదు. తీరా పార్టీలోకి వచ్చాక ప్రగతి భవన్ అపాయింట్మెంట్ కూడా దొరకడం కష్టమే వాళ్లకు.

**కాంగ్రెస్ ను కార్నర్ చేసే కుట్ర**

ఓ పక్క కేసీఆర్.. మరో పక్క కేటీఆర్ లు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే ప్రయత్నం చేయడం శోచనీయం. రాజకీయాల అన్నాక ఆ పార్టీ ఈ పార్టీ గోడలు దూకడం సాధారణ విషయమే. అయితే నాలుగు దశాబ్దాలు ఆదరించిన పార్టీని దూషిస్తూ ఇతర పార్టీలలోకి వెళ్లడమే బాధాకరం. ఇంత అనుభవం ఉన్న పొన్నాల హుందాగా వ్యవహరించకపోవడం ఇక్కడ ప్రధాన విషయం. స్వార్థ పూరిత రాజకీయాలకు కోసం సామాజిక వర్గాన్ని అడ్డంగా వాడుకోవడం పొన్నాల లాంటి నేతలకు పరిపాటిగా మారింది. గతంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తమ రాజకీయాల కోసం సామాజిక వర్గాన్ని ముందేసి రచ్చ చేశారు. అందుకే పొన్నాల విషయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సమంజసమే అని తెలంగాణ మేధావులు భావిస్తున్నారు. ఇలాంటి నేతల పట్ల అలాంటి వ్యాఖ్యలు కరెక్టే అని తెలంగాణ సమాజం భావిస్తుంది.

# ప్రవళిక కేసులో ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. దీంతో చిక్కడపల్లి పోలీసులు ఈ కేసులో శివరాంను నిందితుడిగా చేర్చారు. శివరాం పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. దీంతో శివరాంపై 417, 420, 306 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం శివరాం పరారీలో ఉన్నాడని, బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్టు చిక్కడపల్లి పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం అశోక్‌నగర్‌లోని ఓ వసతి గృహంలో ఉంటూ ప్రవళిక శిక్షణ తీసుకుంది. ఈనెల 13న వసతిగృహంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రూప్2 పరీక్ష రద్దు చేయడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత పోలీసులు ప్రవళిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రాథమిక దర్యాప్తులో పోలీసులకు కొన్ని ఆధారాలు లభించాయి. శివరాం అనే యువకుడు ప్రవళికను ప్రేమించాడని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆమె కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా శివరాంపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## నేషనల్ పవర్ లిఫ్టింగ్‌లో తెలంగాణ యువతుల సత్తా

- గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించిన శిల్ప, ఇందు

**విశాల భారతి, హైదరాబాద్:**

జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువతులు సత్తా చాటారు. కర్ణాటక రాజధానిక బెంగళూరు వేదికగా జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు పాల్గొన్నారు. మహిళల 90 కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన శిల్ప దిగ్గాయి 105 కిలోల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా, ఇందు పీసారపు 100 కిలోల బరువు ఎత్తి



ద్వితీయ స్థానంలో నిలిచి రజత (సిల్వర్) పతకం సాధించింది.



# మా పథకాలనే కాపీ కొట్టి.. మమ్మల్నే కాపీ క్యాట్ అంటోంది

- రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కాపీ కొట్టి.. కాంగ్రెస్ 6 గ్యారంటీలు ప్రకటించిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. ఖమ్మంలో ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గ్యారంటీలను తమ పార్టీ కాపీ కొట్టిందని అబద్ధాలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు తుత్తునియలు అయ్యాయని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను దేశంలో అనేక చోట్ల అమలు చేసుకుంటున్నారని పువ్వాడ పేర్కొన్నారు. రైతు బంధు పథకాన్ని కేంద్రం కాపీ కొట్టిందన్నారు. ఎవ్వరూ ఊహించని పథకాలతో ప్రజల సంక్షేమం కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని చెప్పారు. దేశంలో ఎవ్వరూ అమలు చేయని పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని.. లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేసి తీరిందని వెల్లడించారు.

# పాట్నాలో జరిగే 'వ్యకాస' సభలను సక్సెస్‌చేయండి




**నేరేడుచర్ల , విశాల భారతి :** నవంబర్ 2 నుంచి 5 వరకు పాట్నాలో జరగనున్న భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రము లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్రంలోకి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేశారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథ కానికి తూట్లు పొడిచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తూ వస్తున్నారని, ఉపాధి కూలీలు రోజుకు రెండుసార్లు ఫోటోలను అప్లోడ్ చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారని అన్నారు.ఉపాధి హామీ పథకం లో రోజుకు కూలీ వంద రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, ఉపాధి పని అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించి ఆ పథకాన్ని ఎత్తివేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని, ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి ₹200 రోజుల పని కల్పించి ,పెరుగుతున్న నిత్య జీవితావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని రోజుకు 600 రూపాయల కూలీ ఇప్పించాలని అన్నారు.ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి,పని ప్రదేశంలో ఎవరైనా మరణిస్తే10 లక్షలు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని అన్నారు. అంతే కాకుండా యాభై ఐదు సంవత్సరాలు నిండిన ఉపాధి కూలీలకు నెలకు 5000 రూపాయల ఆసరా పెన్షన్ సౌకర్యం కల్పించాలని, దేశవ్యాప్తంగా ఇండ్లు లేని ఉపాధి కూలీలను గుర్తించి అందరికీ సొంత ఇల్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, ఉచితవైద్యం ,ఉచిత న్యాయం అందించాలని అన్నారు.ఈ సభలలో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల్లో జాతీయ అధ్యక్షులు పెరియర్ స్వామి, జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా పాల్గొంటారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ లీడర్లు

**జఫర్‌గఢ్, విశాల భారతి :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని తన నివాసం నందు మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ..ఈ నెల 27న స్టేషన్ ఘనపూర్ లో బి. ఆర్.ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని అన్నారు.ఈ సభకు అన్ని కులాలవారు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్,జిల్లా నాయకులు కుల్ల మోహన్ రావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి,సోమశేఖర్, స్వామి, రాజు, నాగరాజు, తాటికాయల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పరిపాలనా విధానం నచ్చక పార్టీ మార్పు

**నేరేడుచర్ల, విశాల భారతి :**కెసిఆర్ పరిపాలనా విధానం నచ్చక, బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో పేదవారికి , అర్హులకు జరిగే అన్యాయాన్ని సహించలేక సబ్ కా సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ అనే మోదీ విధానం వారి దూరదృష్టి పరిపాలన దక్షత నచ్చి భారతీయ జనతా పార్టీలో అయితేనే అన్ని రంగాల వారికి జరుగుతుంది అని భవిష్యత్ తరాలకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అందివచ్చని చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. అదేవిధంగా మహిళలకు కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలు అవకాశాలను చూసి బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది. ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వం న్యాయం చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీకి మరియు అన్ని పదవులకు రాజీనామా చేసిన నేరేడుచర్ల కౌన్సిలర్ మరియు వైస్ చైర్మన్ చల్ల శ్రీలతారెడ్డి ఈరోజు బిజెపి రాష్ట్ర నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ చేతులమీదుగా బిజెపి కండువా కప్పుకోవడం జరిగింది వారితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకేనేని వెంకటేశ్వరరావు రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి ఉన్నారు చల్ల శ్రీలతతో పాటు హుజూర్నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి బిజెపి అభిమానులు మరియు టిఆర్ఎస్, కాంగ్రెస్ లకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపి కండువా కప్పుకున్నారు. నేరేడుచర్ల మండల పట్టణ అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి మరియు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



# మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ఓడించాలి

**చండూర్, విశాల భారతి**: తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని,బీఆర్ఎస్, ఒక్క ఓటు వెయ్యకుండా ఓడిద్దామని.కావాలి ఆంజనేయులు మునుగోడు నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇటీవల నిర్వహించిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసిన ముదిరాజ్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులను కించపరిచిన సీఎం కేసీఆర్ కు బుద్ధి చెప్పాలంటే మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిని ఓడించాలన్నరు.ఎమ్మెల్సీ సభాపతి బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్రంలో ముదిరాజులకు నాలుగు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నట్లు,అన్నారని అందులో మునుగోడు నియోజకవర్గం నుండి నారబోయిన రవి ఉన్నాడని చెప్పడం జరిగిందన్నారు.మూడు శాతం ఉన్న వెలుము కులస్తులకు 11 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన నియంతృత్వ ధోరణి అవలంబిస్తుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఉన్న ముదిరాజులత కలిసి టిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, ఈ ఎన్నికల్లో కెసిఆర్ కు గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో కోటయ్య గూడెం మాజీ సర్పంచ్ మేకల యాదయ్య,కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమ లతా సైదులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్‌టెస్ట్

- క్లబ్ ప్రెసిడెంట్ చల్లా ప్రభాకర్ రెడ్డి

**నేరేడుచర్ల, విశాల భారతి :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ లో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయినవారికి తగిన సూచనలు సలహాలు అందించి అవగాహన కల్పించామని మంగళవారం అన్నారు. ఆధునిక మానవుని జీవనశైలిలో వస్తున్న విపరీత ధోరణులు ఒత్తిళ్లు తీసుకునే ఆహారముపై నియంత్రణ లేకపోవడం వలన ప్రపంచ వ్యాప్తంగా వ్యాదిగ్రస్తులు ఎక్కువవుతున్నారని అన్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగబోయిన రామకృష్ణ,మాజీ అధ్యక్షులు కొణతం సీతారాం రెడ్డి,పోరెడ్డి శ్రీరాంరెడ్డి,సుంకర క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు వి శ్రీనివాసరావు, ఉప్పుల లక్ష్మారెడ్డి,గుండా సత్యనారాయణ,మరియు వైద్య సహాయకులు ఇంజమూరి శ్రీకాంత్,వనపట్ల శ్యాం ,శ్రీను,పీఎస్ హెచ్ఎం ఒగ్గు రమీష్,సంజీవరెడ్డి,ప్రతాప్ రెడ్డి,చిలకరాజు శ్రీను,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**విశాల భారతి, వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పూసూరు బ్రిడ్జి వద్ద వాజేడు ఎస్సై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏటూరు నాగారం నుండి మండపాక వైపు వస్తున్న బైక్ నెంబర్ Ap 36 Aq 8059 బైక్పై ఇద్దరు వ్యక్తులు కొప్పుసూరు గ్రామానికి చెందిన ఎస్. కె ఖాదర్ బాబా కొంగల గ్రామానికి చెందిన పర్శిక అజిత్ వాహనాన్ని తనిఖీ చేయగా మద్యం బాటీలు OA50 బాటిల్ IB20 స్వాధీనం చేసుకోవడం జరిగింది మద్యం విలువ రూపాయలు 13,860 మద్యం పంచనామా చేసి గ్లామర్ బైక్ ను స్వాధీనం చేసుకొని వాజేడు పోలీస్ స్టేషన్ లో వారిపై కేసు నమోదు చేయడం జరిగింది



# అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

- 108 ప్రసాదములతో నివేదన

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలని ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారు కాషాయ రంగు వస్త్రంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 108 రకాల ప్రసాదములతో అమ్మవారికి నివేదన చేశారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నపూర్ణ దేవిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ అసమ్మతి నేతలు

- బారాసకు భారీ షాక్ ఇవ్వనున్న అసమ్మతి నేతలు

**కోదాడ, విశాల భారతి:**కోదాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్య యాదవ్ ను ప్రకటించడంతో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సమావేశంలో నిర్వహిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకపోతే రాజీనామా చేస్తామని హెచ్చరించినప్పటికీ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకపోవడంతో బొల్లం మల్లయ్య యాదవ్ కు బి ఫాం ఇవ్వడంతో అసమ్మతినేతలైన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తువరపు పాండురంగారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, ముగ్గురు ఎంపీపీలు, నలుగురు జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆ క్రమంలోనే మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తం కుమార్ రెడ్డితో బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు కోరారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతికి వారి సహకారం కావాలని కోరారు. ఉత్తం పద్మావతిని అధిక మెజార్టీతో గెలిపించడంలో సహకరించాలని అసమతి నేతలను కోరారు. అసమ్మతి నేతలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ లు, ఆరు మండలాలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నేతలు త్వరలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలుస్తోంది.

# కంటోన్మెంట్ లో గెలుపుకు మంత్రి సూత్రం

**కంటోన్మెంట్ ,విశాలభారతి:**



సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కు ప్రజలు బ్రహ్మరథం పడతారని,ముచ్చటగా మూడో సారి విజయం ఖాయమని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం జనరల్ బాడి సమావేశం బాలంరాయి లోఉన్న లీ రాయల్ ప్యాలెస్ లో ఏర్పాటు చేయగా పశు సంవర్ధక సినిమాటోగ్రాఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. కంటోన్మెంట్ గడ్డ బీఆఎస్ అడ్డా అంటు గతం లో చేసిన వ్యాఖ్యలు స్థానిక బారాస నేతల్లో జోష్ నిపింది. బోర్డు పరిధి లో ఉన్నా మాజీ ఉపాధ్యక్షులు బోర్డు సభ్యులు బౌయిన్ పల్లి మార్కెట్ చైర్మన్ లు,కమిటీ, అలయ కమిటీలు,గ్రంధాలయ కమిటీలు వివిధ హోదాలో ఉన్న నేతలు ఏకమై రేపటి ఎన్నిక్కలో అభ్యర్థి లాస్య నందిత గెలుపుకి పాటుపడాలని ఈ సందర్భంగా సూచించారు. అంతర్గత లకలుకలు పక్కన పెట్టి, అందరి చూపు మనవైపు ఉండేట్టు వ్యవహరిస్తే అద్భుత ఫలితం ఉంటుందని మంత్రి తెలిపారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో గతం లో జాతీయ ప్రాంతీయ పార్టీ లు పాలించినా.. అభివృద్ధి మాత్రం సూన్యం. కాగా 2014 జూన్ 2 తెలంగాణ సాధించుకున్న తర్వాత... ఉద్యమ పార్టీ,రాజకీయా పార్టీగా మారి గత 55ఏళ్ళ లో జరగని అభివృద్ధిని కేవలం 10ఏళ్ళ లోనే కంటోన్మెంట్ ఎస్సి రిజర్వుడ్ ప్రాంతాన్ని అభివృద్ధి దిశ గా.. దూసుకుపోతున్న విషయం అందరికి తెలిసిందే. అలాగే దివంగత నేత ఎంఎల్ ఏ సాయన్న అంటే సీఎం కెసిఆర్ కి ఆప్తులు. ఆయన పై ఉన్నా ప్రేమ గౌరవం తోనే...అభ్యర్థి వయసు లో చిన్నదైనా లాస్య నందిదకు అనుభవం లేకున్నా బి ఫారం ఇచ్చారు.

**భవిష్యత్తు కార్యాచన పై తలసాని" దశ దిశ "**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లో 2.5లక్షల ఓటర్లు ఉన్నారు. అలాగే బోర్డు పరిధిలో 8 వార్డ్ లు ఒక మొండా డివిజన్ కలిగి ఉంది. ఈ రోజు ఉదయం 10 గంటలకు 8 వ వార్డ్ రిసాల బజార్ నుంచి పాదయాత్ర మొదలవుతుందని.. ఏ వార్డ్ నాయకులు అదే ప్రాంతం లో ప్రచారం ముమ్మరం చేయాలని.. గులాబీ బాస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు క్లుప్తంగా వివరించాలని,అదేవిదంగా దశల వారిగా అన్ని వార్డు ల్లో ప్రచారం లో నాయకులు నేతలు కార్యకర్తలతో పాటుముఖ్యం గా బేవరిజెస్ చైర్మన్ గజ్జల నాగేష్ కి బాధ్యతలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

# మాటలతో మభ్య పెట్టడమే కేసీఆర్ నైజం

- హుజూర్ నగర్ రజక సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య



**నేరేడుచర్ల, విశాల భారతి :**మాటలతో మభ్య పెట్టడమే సీఎం కెసిఆర్ నైజం అని హుజూర్ నగర్ నియోజక వర్గ రజక సంఘం అధ్యక్షుడు కొమర్రాజు లక్ష్మయ్య అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల మండల కేంద్రము లో పత్రిక విలేఖర్లకు ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సర్కారు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల మాటలు విని రెండు సార్లు దగా పడ్డామని, మాటలతో మభ్య పెట్టడమే వారి నైజం అని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ గురించి అన్ని వర్గాల ప్రజలు పూర్తి స్థాయిలో అన్ని వర్గాల ప్రజానీకం తెలుసుకుని అప్రమత్తంగా ఉన్నారనీ అన్నారు. కులవృత్తుల వారికి 2018 సంవత్సరంలో ( బి. సి. లకు ) మంజూరు చేసిన నిధులను నేటికీ విడుదల చేయలేదని, జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల కొరకు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నమ్మేస్థితిలో లేరని , బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా విశ్వాసం కోల్పోయిందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మాటలకే పరిమితమనీ, పనులకు లేదని కేసీఆర్ ప్రభుత్వం పై ద్వజమెత్తారు.

# పరకాల కాంగ్రెస్ లో లొల్లి

- టికెట్ ఎవరికి దక్కకబోతున్నది?
- తమకే టికెట్ దక్కేలా లాబీయింగ్
- పరకాలలో కొత్తగా రేవురి ప్రకాశ్ రెడ్డి తెరమీదకు

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 55 చోట్ల అభ్యర్థులను ప్రకటించింది. ఇక మిగిలిన స్థానాలకు ఒకే సారి ప్రకటిస్తారా లేదంటే రెండు విడతల్లో అభ్యర్థులను ఖరారు చేస్తారా అనే విషయంపై ఉత్కంఠత నెలకొన్నది. ఇంకా టికెట్లు ప్రకటించని స్థానాల్లో పోటీలో దిగడానికి కాంగ్రెస్ తరపున పోటీ భారీగా ఉంది. తమకే టికెట్ దక్కేలా అధిష్టానం వద్ద లాబీయింగ్ కూడా చేస్తున్నారు. పలు కీలక నియోజకవర్గాల్లో ఒకరి కంటే ఎక్కువ మంది బలమైన అభ్యర్థులు ఉండటంతో ఎవరికి టికెట్ వస్తుందా అనే ఆసక్తి నెలకొన్నది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ సెగ్మెంట్లకు గాను ములుగు, భూపాలపల్లి, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఇక మిగిలిన 8 స్థానాలకు రెండో విడతలో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నది. ఆయా నియోజకవర్గాల్లో ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా పరకాల నియోజకవర్గంలో అభ్యర్థి ఎంపిక కసరత్తు కత్తిమీద సాములాగా మారింది.

పరకాల నియోజకవర్గం అభ్యర్థిత్వంపై రోజుకో పేరు బయటకు వస్తుండటం కాంగ్రెస్ శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నది. 2014లో టీడీపీ నుంచి చల్ల ధర్మారెడ్డి గెలిచారు. 2018లో బీఆర్ఎస్ టికెట్‌పై ధర్మారెడ్డి రెండో సారి విజయం సాధించారు. ఇక మూడో సారి ఆయన గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. 2014, 2018లో చల్ల ధర్మారెడ్డిపై వేర్వేరు అభ్యర్థులు ప్రత్యర్థులుగా ఉన్నారు. 2014లో కాంగ్రెస్ తరపున ఇనగాల వెంకట్రామిరెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో వరంగల్ పశ్చిమ నుంచి వలస వెళ్లిన కొండా సురేఖ పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

కొండా సురేఖ మరోసారి వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్నే నమ్ముకున్నారు. అయితే పరకాల నుంచి పోటీకి ఇనగాల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే వీరు టికెట్ ప్రయత్నాల కోసం ఢిల్లీకి పలుమార్లు వెళ్లివచ్చారు. తాజాగా మాజీ మావోయిస్టు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కూడా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. ఇక ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మొత్తానికి కాంగ్రెస్ తరపున ఐదుగురు బలమైన నాయకులు టికెట్లు ఆశిస్తున్నారు.

నర్సంపేటకు చెందిన రేవూరి ప్రకాశ్ రెడ్డి సుదీర్ఘ కాలం టీడీపీలో ఉన్నారు. ఇప్పటి వరకు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరక పోయినా.. పార్టీ తరపున టికెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్న రేవూరి.. రేపు ములుగులో రాహుల్ పర్యటన సందర్భంగా పార్టీలో చేరతారనే చర్చ జరుగుతున్నది. పరకాల టికెట్ హామీతోనే కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి రెడీ అయినట్లు తెలుస్తున్నది.

నర్సంపేట నియోజకవర్గం నుంచి దొంతి మాధవరెడ్డికి టికెట్ కన్ఫార్మ్ అయ్యింది. దీంతో రేవూరి వేరే నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో పరకాల టికెట్ ఇవ్వాలని ఆయన కోరుతున్నట్లు తెలుస్తున్నది. అయితే, అకస్మాతుగా తెరపైకి వచ్చిన రేవూరికి టికెట్ ఇస్తే.. మిగిలిన నలుగురి పరిస్థితి ఏమిటనే చర్చ జరుగుతోంది.

బీసీలకు పరకాల టికెట్ కేటాయించాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన కొండా మురళీ, ఇటీవలే పార్టీలో చేరిన గాజర్ల అశోక్‌లు తమకు బీసీ కోటాలో అవకాశం వస్తుందనే ఆశ పెట్టుకున్నారు. అయితే కుటుంబంలో రెండు టికెట్లు ఇస్తారా అనే చర్చ కూడా జరుగుతోంది. ఇప్పటికే మైనంపల్లి కుటుంబంలో, ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబలో రెండేసి టికెట్లు ఇచ్చారు. దీంతో తమకు కూడా రెండు టికెట్లు వస్తాయని కొండా దంపతులు ఆశ పెట్టుకున్నారు. అయితే రేవంత్ రెడ్డి తన సన్నిహితుడైనా రేవూరి ప్రకాశ్ రెడ్డికి టికెట్ ఇప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

గాజర్ల అశోక్‌కు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఆయనకు పరకాల ఇవ్వకపోయినా.. పాలకుర్తి నుంచి అడ్జెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మావోయిస్టు పార్టీలో దళ కమాండర్‌గా వర్ధన్నపేట, పాలకుర్తి, జనగామ, చేర్యాల, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతాల్లో అశోక్ పని చేశారు. ఆయనకు ఆ ప్రాంతంలోని గ్రామాల్లోని ప్రజలతో పరిచయాలు ఉన్నాయి.ఈ కారణంగానే పరకాల కాకుండా పాలకుర్తి నుంచి బరిలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తోంది.



# ఘనంగా నాయి బ్రాహ్మణ జన సంస్థ తృతీయ వార్షికోత్సవం..

**హైదరాబాద్,విశాలభారతి:** ఎవరైనా తమ కులంతో కాకుండా ఉన్న ప్రతిభను మెరుగు పెట్టుకుంటూ సమాజానికి ఆ ప్రతిభను ప్రదర్శించిన వారే గౌరవింప పడతారని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సూర్య పల్లి సారంగపాణి అన్నారు. మంగళవారం హనుమాన్ టికిడిలోని బీసీ సాధికారత భవాన్ లో నాయి బ్రాహ్మణ జన సంస్థ తృతీయ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ జన సంస్థ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ధన్వంతరి మంగలి కులస్తుల దైవమని తెలిపారు. సమాజంతో పోటీపడుతూ అన్ని రంగాల్లో నాయి బ్రాహ్మణులు ఎదగాలని తన ఆశాభావాన్ని తెలియజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్ రాంబాబు మాట్లాడుతూ.. పని నే దైవంగా భావిస్తూ కృషి చేస్తే జీవితంలో ఎదగడం ఖాయమని అన్నారు. ప్రముఖ సినిమా హీరో రామ్ కి మాట్లాడుతూ.. ఇప్పటికీ మన సమాజంలో కుల వివక్ష ఉందన్నారు. ఎంత వివక్ష ఉన్నప్పటికీ అంతా ఎక్కువగా కృషి చేయాల్సిన బాధ్యత మన చిన్న కులాల ఉందని అన్నారు. ప్రముఖ అడ్వకేట్ లింగం నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఏవి వచ్చినా మనలాంటి చిన్న కులాలకు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ముందుకు సాగితేనే రాజ్యాధికారం చేజిక్కుతుందన్నారు. ప్రొఫెసర్ సావిత్రి మాట్లాడుతూ.. ఇప్పటికీ మన కులస్తులు చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఏ రంగంలో అవకాశాలు లభిస్తే ఆ రంగంలోని కృషిచేసి ఆర్థికంగా నిలదొక్కుకొని కళల వైపు మొగ్గుచూపులున్నారు. చీకటి వెలుగు పత్రిక సంపాదకులు కంది సూర్యనారాయణ మాట్లాడుతూ.. మన కులస్తుల్లో ప్రతిభావంతులను గుర్తించి పురస్కారాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. సైకాలజిస్ట్ సుధాకర్ మాట్లాడుతూ.. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని మనమంతా కృషిని నమ్ముకొని ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి నాయి బ్రాహ్మణ జన సంస్థ ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జన సంస్థ గౌరవ సలహాదారులు డాక్టర్ రాపోలు సుదర్శన్, అధ్యక్షులు శ్రీధర్ మురహరి, ఉపాధ్యక్షులు డాక్టర్ సుశీల్ కుమార్, సహాయ కార్యదర్శి సదానందం, ఓ శ్రీనివాస్, వి ఎఫ్ ఓ రాకేష్, దుర్గాప్రసాద్, పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపు
- రామన్నపేట పట్టణంలో బీఆర్ఎస్ రోడ్‌షో



**రామన్నపేట, విశాల భారతి :** బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేట పట్టణ కేంద్రంలో చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. బీసీ కాలనీ నుంచి సుభాష్‌సెంటర్‌వరకు ప్రచారం చేశారు. రోడ్డుకిరువైపులా ఉన్న వ్యాపారులను కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌పార్టీని మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం సుభాష్ సెంటర్ లో మాట్లాడుతూ 'ఒకే జెండా ఒకే ఎజెండా.. ఒకడే కేసీఆర్‌అన్నారు. ప్రతి పక్ష పార్టీల్లో నలుగురు చొప్పున సీఎం అభ్యర్థులు ఉన్నారని, వాళ్లకు వాళ్లే సీట్ల కోసం తన్నుకుంటూ ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు దాదాపుగా పూర్తి చేశామన్నారు. వృద్ధులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే పింఛన్‌రూ. 5,016 పెంచుతుందని, అందరూ కలిసి కేసీఆర్‌ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, కార్యదర్శి పోషబోయిన మల్లేశం , పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జడ సంతోష్ , సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాశ్, మెట్టు మహేందర్ రెడ్డి , అప్పం లక్ష్మీనరసింహ , ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండీ ఆమీర్ , ఉప సర్పంచ్ పొడిచేటి కిషన్, నాయకులు పున్న జగన్మోహన్, బందెల రాములు , కదారి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

- బీఆర్ఎస్ ను గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం

**ఆర్మూర్, విశాల భారతి:**అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ఎన్నికల అస్త్రాలని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. 'నమస్తే నవనాథ పురం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలో "ప్రజాశీర్వాద యాత్ర" నిర్వహించారు. ఆయన గ్రామమంతా కలియ తిరిగి బీఆర్ఎస్ ను గెలిపించాలని అర్థిస్తూ ఇంటింటా పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతలతో కలిసి గ్రామంలోకి అడుగు పెట్టిన జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తమ అభిమాన నేతకు బ్రహ్మ రథం పట్టారు. ఆయన ప్రతీ ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పలు సమస్యలను ఆయన అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ పదేండ్లలో మీ గ్రామ అభివృద్ధికి ఏ చేశానో చెప్పడం బాధ్యతగా భావించి మీవద్దకు వచ్చానన్నారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను తెలియజేశారు. ఆర్మూరు నియోజక వర్గంలో 6వేలమంది వికలాంగులం ఉన్నాం. మేమే ఇంటింటికీ తిరిగి ఒక్కొక్కలం 15 ఓట్ల చొప్పున వేయించి మిమ్మల్ని70వేల ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. అయినా నేను పోయి చేసిన ప్రగతి గురించి మా అక్కలు చెల్లెళ్లకు, మా అన్నలకు, తమ్ముళ్లకు చెప్పి వారి కడుపులో తలపెట్టు దీవించండి

**బీఆర్ఎస్ ను మళ్లీ ఆదరించండి.**

నన్ను మళ్లీ గెలిపించండి" అని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చర్ల సాయమ్మ గంగారం, వైస్ ఎంపీపీ గుజ్జ దేవేందర్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, మాజీ ఎంపీటీసీ గాదరి శ్రీధర్, కోట జాన్, సీనియర్ నాయకులు శుబాకర్, లింగం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వాలీబాల్ లో ఆకునూరు విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని ఆకునూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 13న కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ఆకునూరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సైదాపూర్ ఎస్సై జున్ను ఆరోగ్యం తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం సైదాపూర్ మండల పక్షాన వాలీబాల్ ఆటను అడి అండర్ 14 బాలుర, బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించిన వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎస్సై జున్ను ఆరోగ్యం మాట్లాడుతూ జిల్లాస్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. తాను ఒక జాతీయ వాలీబాల్ క్రీడాకారునిగా వాలీబాల్ లో రాణించే క్రీడాకారులకు క్రీడల కోసం ఎలాంటి సహాయానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ప్రతిభను కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. ఆకునూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజకుమార్ వాలీబాల్ పట్ల ఉన్న శ్రద్ధ పట్ల ఆకునూర్ విద్యార్థులు వాలీబాల్ లో రాణిస్తున్నారని అన్నారు. తనకు స్పోర్ట్స్ కోట ద్వారానే ఎస్సై ఉద్యోగం లభించిందని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని జాతీయ స్థాయిలో రాణించి ఉద్యోగాలు సాధించుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# మంత్రి వేములను పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ లోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి వేములను,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా .మధుశేఖర్,రైతు నాయకుడు కోటపాటి నరసింహ నాయకుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఖురేసి సోదరులు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ మున్సిపాల్టికి చెందిన మైనారిటీ ఖురేసి సోదరులు మైనారిటీ సీనియర్ నాయకులు మోహినోదిన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ కలిసి కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ లో గెలుపుకు కృషి చేస్తాం అనీ తెలిపారు. ఖురేసి సోదరులు సుల్తాన్,నవాబ్,ఇస్మాయిల్,సారీఫ్,మొహిద్దీన్, యాదల్, మొషిన్, చంద్ పాషా,అబ్దుల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

# వరద కాలువలో పడి వ్యక్తి మృతి



**బాల్కొండ, విశాల భారతి:** వరద కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మోర్తాడ్ మండలంలో చోటు చేసుకుంది. మోర్తాడ్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మోర్తాడ్ గ్రామం గాంధీ వాడకు చెందిన బస నరేశ్(33), తండ్రి భూమయ్య, అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం సుమారు 2గంటలకు పాలెం రోడ్డు వరద కెనాల్ దగ్గర కాలకృత్యాలు తీర్చుకొనుటకు వెళ్ళి ప్రమాదవశాత్తూ కాలు జారీ నీళ్ళలో పడి, ఈత రాక మునిగి మృతి చెందాడు. మంగళవారం ఉదయం 9 గంటల 40 నిమిషాలకు మృతుడి శవం నీటిలో తెలడంతో లాభ్యమైంది. మృతుని భార్య బస మేఘనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.



# మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసిన ఎంపీ అర్వింద్

**బాల్కొండ, విశాల భారతి:**రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధికారంలో బాల్కొండ నియోజకవర్గం మంతా అవినీతి, కమిషన్లు, గంజాయి సరఫరాకు అడ్డాగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్&బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజెపి బాల్కొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అకాల వర్షాలకు భారీగా వరదలు వచ్చి నాసిరకంగా నిర్మించిన చెక్ డ్యాంలు తెగిపోయి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లితే మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి రైతులకు ఇప్పటికి ఒక్క పైసా పరిహారం అందించ లేదన్నారు. జామ పండుకు సీతఫల పండుకు తేడా తెలియని ప్రశాంత్ రెడ్డి ఒక మంత్రిగా ఉండటం హాస్యాస్పదమన్నారు. బట్టాపూర్ క్వారీలో తవ్వకానికి 9280 క్యూబిక్ మీటర్లు అనుమతి తీసుకొని, అనుమతికి మించి 12 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వకాలు జరిపి సుమారు 2500 కోట్ల రూపాయలు మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వాహా చేసాడని అన్నారు. జిల్లాకు బిజెపి ఎంపీ గెలిచాకే పసుపు ఎగుమతులు పెరిగాయని, పసుపుకు అధిక మద్దతు ధర వస్తుందన్నారు. రైతులకు బాయిలర్స్, పాలిషర్స్,టార్పాలిన్స్ వందల కొద్ది తీసుకొచమన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఒక్క కిలో కూడా తరుగు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పస లేదని, ప్రజలను మభ్యపెట్టడానికి దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడానికి కేసిఆర్ సిద్ధమయ్యాడని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నాగారా మోగిందని ప్రతీ కార్యకర్త ఒక యోధుని లాగ పనిచేయాలని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో కమలం జెండా ఎగరేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వినర్ మల్కాన్నగారి మోహన్,మహిళా మోర్చా నాయకురాలు పద్మ,మోర్తాడ్ మండల అధ్యక్షుడు పుప్పాల నరేష్,అన్ని మండలాల అధ్యక్షులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20న ప్రచార జయభేరి

- వెనకబడిన వర్గాలకు అండగా బీఆర్ఎస్ మేనిఫెస్టో

**ఆమనగల్లు, విశాల భారతి:**వెనకబడిన వర్గాలకు కొండంత అండగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని, బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బిజెపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆమనగల్లు మండల కేంద్రంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్ అద్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరుపేద ప్రజానీకానికి అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారని, బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో ఈ నెల 20న ప్రచార జయభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మున్సిపాలిటీలో ప్రజలు వందలాదిగా రావాలన్నారు. అనంతరం 13వ వార్డు నుంచి పలువురు బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి చేరారు. వారిని కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అనురాధ పత్యానాయక్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్,మండల అధ్యక్షుడు అర్జున్ రావు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, వైస్ చైర్మన్ సత్యం,కౌన్సిలర్ సోనా జైరాం,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, ,అప్పం శీను,తల్లోజు రామకృష్ణ, ఎంగలి రఘు,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, ఖాదర్,జహంగీర్,వడ్డే వెంకటేష్, విటాయిపల్లి రమేష్, వస్పూల సాయిలు, ఉప సర్పంచులు, సాయి, మహేష్, మల్లేష్,శంకర్, వడ్డేమోని శివ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కొమురయ్య ఆకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు

**చిగురుమామిడి, విశాల భారతి:** మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు, వెంకటేశ్వరస్వామి దేవాలయ పాలకవర్గ సభ్యులు నాంపల్లి కొమురయ్య గత వారం రోజుల క్రితం గుండె పోటుతో చనిపోగా మంగళవారం ప్రముఖ సామాజిక కార్యకర్త పినిశెట్టి రాజు వారి కుటుంబ్యులను పరమర్శించారు. కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి పార్టీ బలోపేతం కోసం కొమురయ్య కృషి చాలా గొప్పది అన్నారు. అదేవిధంగా కుమ్మర శాలివాహన సంఘాన్ని పటిష్టం చేసి ఒక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. బారత రాష్ట్ర సమితిలో కీలకపాత్ర పోషించి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గెలుపు కోసం పని చేసిన ఉత్తమ కార్యకర్తగా పేరు తెచ్చుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాలకవర్గంలో సభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించి విశేష సేవలు అందించారు. కొమురయ్య ఆకస్మిక మరణం కుమ్మర సామాజిక వర్గానికి, బారత రాష్ట్ర సమితి పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో అక్కన్నపేట్ బీఆర్ఎస్ మహిళా విభాగం మాజీ అధ్యక్షులు ఎదునూరి రజిత శ్రీనివాస్, నాంపల్లి ఎల్లయ్య, వెంకటేష్, సురేష్, జీల అఖిల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి.

- **సెక్టోరియల్ పోలీస్ లకి పోలింగ్ కేంద్రాల పైన పూర్తి అవగాహన ఉండాలి**
- **పోలింగ్ కేంద్రాలపై అవగాహన సదస్సులో యస్.పి అపూర్వరావు**

**నల్లగొండ,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులకు తమ పరిధిలో ఉన్న పోలీస్ కేంద్రాల పై అవగాహన, అన్ని ఏర్పాట్లతో పూర్తి సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళి ని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీ గా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా యస్ పి అపూర్వ రావు ఐపిఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ఆడిటోరియంలో సెక్టోరియల్ పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో యస్.పి మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు.చెక్ పోస్టు ల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. ఎస్ ఎస్ టి టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను అధికారులకు తెలియజేశారు . పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుట పై పలు సూచనలు చేశారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,చౌటుప్పల్ డిఎస్పీ మోగిలయ్య, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా నాయక్,సిఐలు, ఎస్సై లు మరియు సెక్టరియల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- **అడిషనల్ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి**

**బెల్లంపల్లి, విశాల భారతి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలొ మంగళ వారం సాయంత్రం బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ రాహుల్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలను అనుసరించి ఓటర్లు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని ఓటర్లను ప్రలోభాలను గురి చేసే దిశలో రాజకీయ పక్షాలు మద్యం నగదు ఇంకా అనేక రకాల బహుమతులు పంపిణీ ని అరికట్టేందుకు విజిల్ యాప్ ను ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా 80 సంవత్సరాల వృద్ధులు 40% కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న ఓటర్లను 12 డి ఫారం ను నింపి సంబంధిత అధికారులకు అందించిన్నట్లైయితే ఇంటి వద్ద నుండే ఓటింగ్ వేసుకునే సౌకర్య కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు . అలాగే 50,000 రూపాయల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లోద్దని అనివార్య పరిస్థితులలో తీసుకెళ్లినట్లయితే సంబంధిత ధ్రువీకరణ పత్రం చూయించుకోవాలని లేనియెడల నగదును సీజ్ చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



# వైఎస్సార్టీపీ బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాశీ సతీష్ కుమార్ దరఖాస్తు

**బెల్లంపల్లి, విశాల భారతి :**బెల్లంపల్లి పట్టణానికి చెందిన తెలంగాణా ఉద్యమ కారుడు, ప్రజా సామాజిక సేవకుడు,దళిత నాయకుడు,దళిత రత్న అవార్డు గ్రహీత,కాశీ సతీష్ కుమార్, వైవైఎస్సార్ తెలాంగాణ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాశీ సతీష్ కుమార్ సోమవారం హైదరాబాద్ లోటస్ పాండ్ లోని పార్టీ ఆఫీస్ లో రాష్ట్ర అధికార ప్రతి నిధి పిట్టా రామ్ రెడ్డికి , ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి బెజ్జంకి అనిల్ కుమార్ కి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కవిత కి,ఎమ్మెల్యే అభ్యర్థి కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. సతీష్ కుమార్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజల క్షేమం కోసం నేను పోటీ చేస్తున్నాను అని, రానున్న రోజుల్లో షర్మిల రాజన్న రాజ్యం తీసుకవస్తారని, ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని అని అన్నారు. వారికి మద్దతుగా బెల్లంపల్లి నియోజకవర్గం నాయకులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, రాజగోపాల్, వాజీద్, గంగాదర్, మహిళా జిల్లా నాయకురాలు నీర్ల పద్మ, రమ దేవి తదితరులు పాల్గొన్నారు.



# మూడవసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన కెసిఆర్ కి కృతజ్ఞతలు

- **బెల్లంపల్లి మాల మహానాడు నాయకులు**

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకి మూడవ సారి బీఆరెస్ ఎమ్మెల్యేగా అవకాశం కలిపించిన బీఆరెస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి బెల్లంపల్లి పట్టణ మాల మహానాడు తరపున కృతజ్ఞతలు తెయజేస్తున్నాము.ఈ సదర్భంగా దుర్గం చిన్నయ్యని వారి స్వ గృహంలో కలసి శాలువా తో సన్మానం చేసి ముచ్చటగా మూడోసారిగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలోకుసుమ మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రాయలింగు, సలహాదారులు కరెంగుల మల్లేష్, పట్టణ అధ్యక్షుడుమాసం మురళి,చీఫ్ అడ్వైసర్బోగే సత్యం,కో ఆర్డనేటర్బోగే రాజేష్,నియోజిక వర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**చిట్యాల,విశాలభారతి:**చిట్యాల మున్సిపాలిటీ ఐదో వార్డులో సంతోష్ నగర్ లో నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు ఆధ్వర్యంలో 9వ శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా అన్నదాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజల లో పాల్గొని అనంతరం బుస్సా శ్రీనివాస్ శ్రీలక్ష్మి ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి అమ్మవారు భక్తులకు అందరిని అదుకుంటున్నదని, ప్రతి సంవత్సరం ఈ సంఘము వారు ఈ విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కురేళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు పందిరి శ్రీను, వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, గోదుమగడ్డ జలందర్ రెడ్డి, జమండ్ల శ్రీనివాస్ రెడ్డి, మెండే సైదులు, కొల్లోజు శ్రీనివాస్, జగిని భిక్షం రెడ్డి, పొన్నం లక్ష్మయ్య,శీల సత్యనారాయణ సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే వేముల

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వేముల**

**చిట్యాల,విశాలభారతి:** శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈరోజు అమ్మవారు అన్నపూర్ణా దేవి అవతారం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియమ నిష్ఠలతో అమ్మవారి ప్రతిష్ట పూజా కార్యక్రమాలని ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, దామనూరి రమేష్, బెల్లి సైదులు, కట్టగూరి మల్లేష్,నీలకంఠం నరేష్, దామనూరి పృధ్వీ, వెంకటేశ్వర్లు,మహిపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల అంతిమ లక్ష్యం

**ఆమనగల్లు, విశాల భారతి :**ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల అంతిమ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చెప్పారు. మంగళవారం ఆయన పాదయాత్ర తలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ వర్గీకరణకు మద్దతు అని చెప్తున్నా పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. శీతాకాల సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు.

# రూ. 5 లక్షల నగదు సిజ్

**ఆమనగల్లు, విశాల భారతి :**ఎన్నికల నేపథ్యంలో సరైన పత్రాలు లేకుండా, లెక్కలు చూపించకుండా తరలిస్తున్న నగదును ఎక్కడికక్కడ పోలీసులు పట్టుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.5లక్షలు పట్టుబడింది. పట్టుబడ్డ నగదును సీజ్ చేసి ఎన్నికల అధికారులకు అప్పగిస్తామని ఎస్సై బలరాం తెలిపారు. కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన చేగురు మహేష్ వద్ద నుండి ఆమనగల్లు బస్టాండ్ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్ఐ బలరాం తెలిపారు

# భీమ్‌గల్ లో సాధారణ సర్వసభ్య సమావేశం



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆర్మూర్ మహేష్ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల్లో జరిగిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులకు తెలిపారు. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. అనంతరం ఎంపీపీ ఆర్మూర్ మహేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల్లో,హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు దానిపై దృష్టి పెట్టాలన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లులను, చెరువులను వెంటనే బాగు చేయలాని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరమణ,ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచులు,ఎంపీటీసీలు,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మంత్రి వేములను పరామర్శించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ లోని మంత్రి వేముల నివాసంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల శ్రావణ్ కుమార్ రెడ్డి, తక్కళ్ళపల్లి రవీందర్ రావు, రాజేశ్వరరావు తదితరులు,బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# గల్ఫ్ కార్మికులను కలిసిన ప్రవాసి మిత్ర కార్మిక సంస్థ అధ్యక్షుడు

**బాల్కొండ, విశాల భారతి:** యూఏఈలోని అల్ కుస్ ఏరియాలో క్యాంప్ నిద్రా కార్యక్రమంలో భాగంగా దుబాయ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర కార్మికులను ప్రవాసి మిత్ర కార్మిక సంస్థ అధ్యక్షుడు స్వదేశ్ పరికి పండ్ల కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి యూఏఈ దేశానికి వలస పోయిన భైంసా, నిర్మల్ మోర్తాడ్, భీమ్‌గల్ ప్రాంతాల వారే కాకుండా, పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్ & శ్రీలంక దేశ వలస కార్మికులను కలిసి వారి ముఖ్యమైన సమస్యలు,క్షేమ సమాచారం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం,కంపనీ కల్పిస్తున్న వేతనాలు,సౌకర్యాలు ఏలా ఉన్నాయని ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో ఉండి ప్రవాసి మిత్ర కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నది అనే విషయం కార్మికులకు వివరించారు. ముఖ్యంగా కార్మికులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉండేందుకు నిత్యం వ్యాయామము తప్పని సరిగా చేయాలని, సోషల్ మీడియాలో ఎక్కువగా ఉండి సైబర్ మోసాలకు గురి కాకుండా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కార్మికులకు నిర్మల్ జిల్లా నుండి తీసుకుపోయిన మూడు రకాల (బియ్యం,మినప,నువ్వులపిండి) బతుకమ్మ ప్రసాదం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు జన్నారంకు చెందిన అలీమ్, అనిల్, షేక్ అలీ, లక్ష్మణ్, అర్బాజ్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చిరుమర్తిని అధిక మెజార్టీతో గెలిపించుకుందాం

- జెడ్పీటీసీ తరాల బలరాం
- కట్టంగూర్ లో ముఖ్య నాయకులు సమావేశం

**కట్టంగూర్,విశాలభారతి**:నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని అధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందని కట్టంగూర్ జడ్పిటిసి తరాల బలరాం అన్నారు. కట్టంగూరు మండలం బొల్లేపల్లి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ కులమతాలకి పార్టీలకి అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషిచేసి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నల్లగొండ గ్రంథాలయ సంస్థల చైర్మన్ రేగటి మల్లికార్జున్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు మండల ప్రధాన కార్యదర్శి వడ్డే సైదిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊట్కూర్ శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జి ఎంపీడీవో గా ఇమామ్ బాధ్యతలు స్వీకరణ



**నడిగూడెం, విశాలభారతి:**మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఎస్ డి ఇమామ్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇంచార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు మంగళవారం పత్రికలకు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎం ఎర్రయ్యను డి.ఆర్.డి.ఏ కార్యాలయమునకు డిప్యుటేషన్ పై పంపినట్లు తెలిపారు.



# 'అమ్మవారి సేవలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్'

**కోదాడ, విశాల భారతి:**కోదాడ పట్టణ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల, మండలం పరిధిలోని ద్వారకుంట గ్రామంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముద్దపప్పు బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటలు నిర్వహించారు.




# జానయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల పరామర్శ

- పార్టీ అండగా ఉంటుందని మందుల సామేలు భరోసా

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండలం ఇటుకులపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు తాటిపాముల జానయ్య మృతి చెందాడు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ స్థానిక గ్రామ సర్పంచ్ అల్లి సైదులు మంగళవారం జానయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరమాండ్ల నరేష్ ఎన్ఎస్‌యు ఐ మండల ఉపాధ్యక్షులు కట్లకుంట్ల రమేష్ ,గ్రామ ఉపసర్పంచ్ శేషరాజు సునీత రామచంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కాంచాని నాగరాజు,సీనియర్ నాయకుడు గైగ్గుల ఐల్లయ్య వల్లాల సోషల్ మీడియా ఇంచార్జ్ మాదగోని దామోదర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**పాలకుర్తి, విశాల భారతి :**పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన మానసిక వికలాంగుడు గాయాల మధు గాయాల సోమయ్య ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 25కిలోల బియ్యం నెల సరిపడా నిత్యావసరాలను డి.మహేష్ దంపతుల పెండ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో అందించారు అమ్మచారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ ఇరుగు ఎల్లేష్ పెండ్లి భాస్కర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా ఓకే

- అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం
- కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం
- మణుగూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**మణుగూరు, విశాల భారతి** :కొంతమంది అభ్యర్థులకే సపోర్ట్ అని సోషల్ మీడియాలో సోమవారం నాడు వచ్చిన వార్తను ఖండిస్తున్నామని, అలాంటి వార్తలని ప్రజలు నమ్మొద్దని మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా కానీ అందరూ కలిసి పని చేయాల్సిందే అని అభ్యర్థి ఎవరైనా సరే గెలుపే ధ్యేయంగా కృషిచేసి పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని వారు తెలిపారు. మాకు అభ్యర్థి ఎవరైనా అభ్యంతరం లేదని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి ఇస్తే వాళ్లని కష్టపడి పని చేసి గెలిపిస్తామని వారు తెలిపారు. అవినీతిలో కూరుకుపోయిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని, భూ కబ్జాలకు ఇసుక కబ్జాలకు, ప్రభుత్వ పథకాల్లోనూ సామాన్య ప్రజల నుంచి కమిషన్ గుంజే నాయకులకు ఇక స్వస్తి పలకాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని వారు తెలిపారు. మన భారత దేశంలోనూ ఒక ప్రధాన రాజకీయ పార్టీ 1947 వ సంవత్సరంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో ఎక్కువ కాలం సుమారుగా 49 సంవత్సరాలు అధికారం లో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా పనిచేసిన ఒకే ఒక్క తెలుగు వాడు పి.వి నరసింహారావు అని వారు తెలిపారు, 2014వ సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా మన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఈసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలని వారు కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల వీరయ్య , ఆత్మకూరి అంజయ్య, పొలమూరి రాజు, బానోతు లక్ష్మణ్, కురం రవి, రామిరెడ్డి,సూరయ్య, తమ్మిశెట్టి వెంకట నర్సు, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో సీఎం కేసీఆర్ సభాస్థలి పరిశీలన

- ప్రజా ఆశీర్వాద సభను సక్సెస్ చేయండి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**విశాల భారతి:**ఈనెల 29న కోదాడలో నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిఎస్పీతో కలిసి మంగళవారం పరిశీలించారు. కటకొమ్మ గూడెం రోడ్డులోని వంటిపులి గోపయ్య నగర్ లో హెలిప్యాడ్ ల్యాండింగ్, సీఎం కేసీఆర్ ప్రసంగించే సభ స్థలాన్ని పరిశీలించారు. గత 2018 ఎన్నికల్లో ఇదే స్థలంలో కెసిఆర్ సభ నిర్వహించి ఎమ్మెల్యేగా బొల్లం విజయం సాధించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది ఆ సంక్షేమ పథకాల ద్వారానే తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 29న జరిగే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రాము, ఎస్ఐ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీను, గ్రంధాలయ చైర్మన్ రహీం, కౌన్సిలర్ ఖదీర్, వంటి పులి శ్రీను, రైస్ మిల్లర్స్ నాయకులు నవీన్ రెడ్డి,ఇమ్రాన్ సంపేట ఉపేందర్ గౌడ్, నిజామ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మండలంలో కాంగ్రెస్‌లో చేరికలు

**నేరేడుచర్ల, విశాల భారతి:** ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో మంగళవారం నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది నేరేడుచర్ల పట్టణానికి సంబంధించిన మాజీ వార్డు సభ్యులు ఆవుల కోటేశ్వరరావు అజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 6 గ్యారంటీల అమలు పథకానికి ఆకర్షితులై గతంలో ఉత్తంకుమార్ రెడ్డి గారు శాసనసభ్యులుగా మంత్రిగా చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వారు ఈరోజు ఉత్తంకుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి వర్కింగ్ అధ్యక్షులు కట్ట రామారావు సోమరం గ్రామం అధ్యక్షులు ప్రవీణ్ కౌన్సిలర్స్ ప్రకాష్ జితేందర్ రెడ్డి నాగయ్య నాయకులు పాండు నాయక్ మచ్చ శ్రీనివాస్ పిచ్చి రెడ్డి సైదా నాయక్ జ్యోతి బాబు పారపల్లి సత్యనారాయణ బాడే నాగరాజు భాస్కరరావు వెంకటేశ్వర్లు అజయ్ సత్తార్ ఫకీర్ మహమ్మద్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి సతీష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ లీడర్ ఓరుగంటి కిట్టు

**కోదాడ, విశాల భారతి:**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేంద్ర సమక్షంలో కోదాడ బీఆర్ఎస్ నాయకులు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుడు ఓరుగంటి కిట్టు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పల్లా రాజేశ్వర రెడ్డి మార్గదర్శకత్వంలో అనేక కార్యక్రమలలో పాల్గొనడం జరిగింది అన్నారు. కానీ ఎప్పటికప్పుడు చెప్పిన దానికి చేసిన దానికి తేడా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, నియామకాలు, నీళ్లు అంటూ ఎప్పటికప్పుడు ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీలో ఉండలేక రాజీ పడలేక టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళ వారం బీజేపీ పెద్దల సమక్షంలో పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నారని ప్రజా సంక్షేమం కోసం పనిచేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, చికోటి ప్రవీణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, కోదాడ రూరల్ అధ్యక్షులు, మునగాల, మోతె మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# వైఎస్సార్టీపీ కోదాడ అభ్యర్థిగా ఓయూ విద్యార్థి నేత నాగరాజు

**మునగాల, విశాల భారతి:**మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన సోమపంగు నాగరాజు(నాగేంద్రబాబు) వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా హైద్రాబాద్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. సోమపంగు నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పిహెచ్డి విద్యను అభ్యసిస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తన చిన్నతనం నుంచి విద్యార్థి ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి కమ్యూనిస్టు నేపథ్యం నుంచి వచ్చిన నాగరాజు మొదట ప్రజానాట్యమండలి, ఎస్ఎఫ్ఐ సంఘాలలో పనిచేశారు. ఆ తరువాత 2007 ఉస్మానియా యూనివర్సిటీలో అడుగు పెట్టిన అనంతరం 2009లో ప్రారంభమైన తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జాతీయ ఫెలోషిప్లలో పరిశోధక విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై అన్ని యూనివర్సిటీల పరిశోధక విద్యార్థులు ఏకం చేసి తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు తన పోరాట గలాన్ని వినిపించారు. వైఎస్ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టాలని ఆలోచన చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా వైఎస్ఆర్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఆ రోజు నుంచి నేటి వరకు వైఎస్ షర్మిల నిర్వహించే అన్ని కార్యక్రమాలలో ప్రధాన పాత్ర పోషిస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలకు ప్రధాన అనుచరుడుగా కొనసాగుతూ పార్టీలో ఒక నిజాయితీ నిబద్ధత గల వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు విద్యార్థి ఉద్యమ నేతగా ప్రజల ఆశీర్వాదం కోరుతూ షర్మిల ఆదేశాలతో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే వైఎస్ఆర్ టీ పి జెండాను ఎగురవేస్తమని అన్నారు.

# పాలకుర్తి అసెంబ్లీ సీటు రజకులకు కేటాయించాలి

- ఏఐడీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి



**తొర్రూరు, విశాల భారతి:** రజకులకు పాలకుర్తి అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని అఖిలభారత ధోబి మహాసమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి కోరారు. కాంగ్రెస్ ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్, కేరళ ఎంపీ కె. మురళీధరన్ ను ఉల్లెంగుల యాదగిరి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఓబీసీ కేటగిరి, రజక సామాజిక వర్గానికి చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఎన్నికల స్టీరింగ్ ప్రతినిధిని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో బీసీల ఓట్లు అత్యధికమని, ఫలితాలను తారుమారు చేసే శక్తి బహుజన కులాల వారికి ఉందని యాదగిరి తెలిపారు. వీర నారి చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డలో రజక సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ మధ్యప్రదేశ్ ఓబిసి విభాగం ఇన్చార్జిగా, ఐనవోలు దేవస్థానం బోర్డు మెంబర్ గా, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ సభ్యునిగా, సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ మెంబర్ గా వ్యవహరించినట్లు గుర్తుచేశారు. అంకిత భావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తగా తనకు పాలకుర్తి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. పాలకుర్తిలో బీసీలకు అవకాశం కల్పిస్తే బహుజనులు అభివృద్ధి చెందుతారని తెలిపారు.

# బీఆర్ఎస్‌కు క్రాంతికుమార్ రాజీనామా



**నేరేడుచర్ల, విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పెంచికల్ దీన్నె మాజీ సర్పంచ్ క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామ మాజీ సర్పంచ్ రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ కి మంగళవారం పంపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సైదిరెడ్డి పోటీ చేయాలని ఆలోచించిన క్రమంలో కలిసి చదువుకున్న పాత మిత్రుడుగా అడిగిన తన మాటను గౌరవించి కమ్యూనిస్టు పార్టీ ఉద్దండుడు మాజీ ఎమ్మెల్యే ఆరిబండి లక్ష్మీనారాయణ మనవడిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా,మాజీ సర్పంచ్ గా సేవలందించి మిత్రుడు అడిగిన మాట కోసం అహర్నిశలు కష్టపడి గెలిచేందుకు సహకారం అందిస్తే అన్ని రకాలుగా మోసం చేశారని అలాంటి నాయకుడికి మనసు చంపుకొని మళ్లీ సేవలందించటం ఇష్టం లేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల పట్ల మక్కువతో ఉన్నత చదువులు చదివి ఆరిబండి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజాప్రతినిధిగా మారి ఉన్నత పదవుల్లో ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాజకీయాలకు వచ్చిన నాకు సరైన గుర్తింపు ,గౌరవం లభించే (ఇచ్చే) రాజకీయ పార్టీలోకి వెళ్లేందుకు త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.